
# మంచి భవిష్యత్తు



క్రమం అత్తవారింట్లో బాధపడుతున్నట్టు తెలిసిన తర్వాత నా మానసిక పరిస్థితి భిన్నమయింది. నేనొకప్పుడు ద్వేషించాను. అసహ్యించుకొన్నాను. దాని క్కారణం కూడా అప్పుడు అలమ్మె నదే. 'నాలాంటి కష్టాలు నీకు రాకపోతాయా ? కే—' అనుకొని ఓర్చాను. సరిగ్గా నే నాశించిన పరిస్థితే గొద్ది యేళ్ల అనంతరం వచ్చింది. ఇప్పుడు అలా వచ్చినందుకు బాధ కలుగుతోంది.

నాన్నగా రొక ఉత్తరం రాసారు. చెల్లెలి ఆరోగ్యం ఏం బావులేదని, తను ఎలక్షన్ గొడవల్లో రద్దీగా ఉన్నారని, వొకసారి వెళ్లి చూసి రమ్మని ఆ లేఖలోని ముఖ్యాంశాలు. నాన్నగారు యిలా కోరడం కూడ ఇదే తొలిసారి. అంతెందుకు ? కమలే విద్యా వంతుల ఇంటిలో పుట్టిఉంటే యింకో జీవితం లోకి ప్రవేశించే ఉండేదికాదు. ఆ విషయంలో నా ఆలోచనలేవీ కార్యరూపం పొందలేదు, సరికదా విఫల మయ్యాయి. పదహారో ఏటనే కమల మీద యిన్ని సమస్యలు కురిపించింది సమాజం పెళ్లిపేరుతో.

పదేళ్లు వెనక్కి నడవండి. అక్కడ మా యింటి పెరటి పూలతోటలోకి. ఆ పూలతోట పెంచింది కమలే. తోడు చిన్న చెల్లెలు నిర్మల. ఒక క్రమపద్ధతిలో నాటక పోయినా ఎంతో అందంగా పెరిగిన పూపొదలు. నాకు అందులో చాల పువ్వులు అప్పట్లో అవసరం ఉంటుండేవి. ఆ పూవులు నేను తీసి యెవరికో యిస్తున్నానని కమల బాధయితే బావుణ్ను. ఆ పూలమొక్కల దగ్గరికి రావడానికే హక్కు లేదన్నట్టుగా చూటా లేది. పనితిత్తి దానికి తోడు. అంతేక నామీద ఈసడింపులు, కోపాలు రాలేవి. నాన్నమ్మ యింకా ఘాటుగా తిట్టి, ఆ పూవు అందుకొంటున్న వ్యక్తిని అమాంతంగా యీ తగువుల్లోకి లాక్కొచ్చేది. అలా ఏ తప్పూ యెరగనివారిని వీధుల్లోకి లేవడం సంగతి వేరు. ఈ సంగతి వేరు. నేనెంత



బాధపడేవాడినో. అసలు కర్మ ఏలా జరిగిందీ ఇప్పుడు చెప్పలేను. తెలిసీ తెలిసే వాళ్ల చేతగా అలా చేస్తుండేది.

రెండేళ్ళ క్రితం నేను నిరుద్యోగిగా ప్రయాణం ఉన్న రోజుల సంగతి. అప్పట్లోనే నాకు మా ఇంట్లో ఎవరికీ లేని ప్రాధాన్యం వచ్చింది. పది గ్రామాలవాళ్ళొచ్చి సంబంధాలు అడుగుతుండే వారు. మా ఇంట్లో సంబంధాల వత్తిడి ఎక్కువగా ఉండేది. కులాల్నైన తగ్గనూ ప్రాంతీయ్యాలు వారు కాదు. చిరకట్టుకోవడంతోనే, మన హైందవ సమాజంలో, ఎన్నో తరాల అనుభవాలని కూడా వేళ్ళం చేసుకొన్నట్లు ప్రవర్తిస్తారు. అటు

47-వ పేజీ చూడండి

నా అర్థికొవు ఆహారాలు ఎక్కువగా ఉంటుండేవి. ఫలానా దగ్గర ఇంటర్వ్యూ. పరుగు తీయడమే. ఫలానా దగ్గర ఖాళీ. అప్పోసప్పో చేసి దూకిరావడం. ఆటు స్నేహితుల దగ్గర తగుమాత్రం మర్యాద కోసం తాపత్రయపడడంలో యధోచితమైన తప్పు. ఎవరినో తాత్కాలికంగా యాచించడం నిరాకరణలో కలిగే అంతర్వేదన .... మళ్లీ అప్పు తీర్చుకోవడం కోసం పడే పాట్లు యివన్నీ యిప్పుడు చెప్పుకోవడం చేతకావడంలేదు. అప్పు డనుభవించిన బాధలో శతాంశం కూడా యీ మాటల్లో పొదగ లేక పోతున్నాను. ఆ దౌర్భాగ్యాన్ని పాఠకులు క్షమించి ఊహించుకో గలిగినపుడు నా స్థితి ఎలాంటిదో అర్థమవుతుంది.

ఎప్పుడూ చెల్లెలి దగ్గర చేయిచూపాలని ఉండేది కాదు. ఆత్మాభిమానం అడ్డొచ్చేది. 'ఆత్మాభిమానం' అన్నమాట అనవసరంగా ఉపయోగించేస్తున్నా ననుకొన్నవారికి ఒకటే విన్నపం. పరిస్థితి వ్యక్తి స్థితిని నిర్ణయిస్తుంది. కమల దగ్గర అప్పట్లో బాగానే ఉండేది. నగలు పెరుగుతుండేవి వారంవారం. ఆ పిల్లి దగ్గర నుండి యింత, తాతగారింటికి వెళ్లి యింత, పెద్దమ్మ దగ్గరకు వెళ్లి యింత, మేనమామ దగ్గర్నించి కొంత, బంధుత్వాల ప్రయోజనాలతో బాగానే పేకరించుకొనేది. కొన్ని దగ్గర్ల మారాము చేయడానికి కూడ ఆస్కారం ఉండేది. చిన్నపిల్ల. ముద్దు. దానికి తోడు పెళ్లి ప్రయత్నాలు. ఇంకెన్నాళ్లు మన యిళ్లల్లో ఉంటుంది — మన ముద్దు మురిపెం చూపించుకొంటాం అనుకొనే తెలుగు సంసారజీవితంలోని అందమయిన అను రాగాలు తొడ్పడ్డాయి.

అలాంటి సమయంలో కమల నా స్థితి అర్థం చేసుకొని ప్రవర్తించి ఉంటే, అప్పట్లో ఆమెపై ఏర్పడ్డ భావాలు యెలా ఉండేవో యిప్పుడు వూహించాల్సిన అవసరం లేదు.

'నా దగ్గర ఏ దమ్మిడీ కూడ లేదు' అనేది అడిగీ అడగడంతోనే.

'అలా లేకుండా అయిపోవుగాక' అనుకొని, ఆ బాధలో కూడా నా మనోజనితమయిన ఆ భావానికి నవ్వుకొనేవాడిని.

వ్యక్తిత్వాన్ని అన్ని పరిస్థితుల్లోనూ, అన్ని వాతావరణాల్లోనూ నిలుపుకోవడం కష్టం. ఒకే రకం వ్యక్తిత్వం అన్ని పరిస్థితుల్లోనూ నెగ్గుకురాలేదు. పరిస్థితికి వ్యక్తిత్వానికి రాజీ కలుగుతూండాలి, జీవితంలో మంచి పెంచుకోవాలంటే. వాతావరణాన్ని అనుకూలంగా మార్చుకోవాలి. యీ విషయం అంత తేలికయినదేమీ కాదు. అనుభవం కావాలి. ఆ అనుభవమే కమల పట్ల లోపించిన — ఫలితం యిప్పుడు పడుతున్న బాధ.

బాధల్లో ఉన్న వ్యక్తిని చూస్తే జాలి కలుగుతుంది. ఫలానా వాడు చనిపోయాడు అంటే— ఒకసారి అయ్యయ్యో అని, కంట నీరు పెట్టడం వద్దు. ఆ మనిషి మనకి ఏవిధంగానూ సంబంధించకపోనీ, వాడు క్రూరుడు, దయా దాక్షిణ్యాలు లేనివాడే అవనీ—ఆ బాధ సహజం.

అలాంటి సహజమైన బాధే కల్గింది నాకూ చెల్లెలి విషయంలో. అన్నా చెల్లెళ్ల సంబంధం అలాంటి

# మంచి భవిష్యత్తు

17-వ పేజీ తరువాయి

టిది అని ఎవరో చెప్పిన విషయాలు జ్ఞాపక మొచ్చాయి. మనిషిలో క్షమించే శక్తి లోపిస్తే— అంతకంటే మానవత పతనానికి యింకో నిదర్శనం అక్కర్లేదు.

సోరోజనాటికి ప్రయాణాన్ని నిశ్చయించుకొన్నాను. చెల్లెలు దగ్గరకు ఎలా వెళ్లాలి అన్నది కూడ నాకు తెలీదు — ఏం తీసుకు వెళ్లాలి. ఎలా మాట్లాడాలి మొదలైనవి కూడ. అందుకే పొరుగింటి మామ్మగారితో పరిస్థితి ప్రస్తావించాను. ఆమె చెప్పిన ప్రకారమే నేనూ తయారయాను. ఈ విషయంలో ఎవ్వరూ నవ్వాల్సిన అవసరంలేదు. తెలిసినట్టు నటించడం తప్పు. తెలుసుకోవడం చాల లాభదాయకం. తెలుగు ఆచారాలకు సంబంధించినంతవరకు యీ సలహా పాటించడం అవసరం. జీవితంలో పాత అనుభవా లేమన్నా ఉంటే ఆలోచించండి. చెల్లెలి దగ్గరికి వెళ్లేటప్పుడు పాటించాల్సిన విధులెలాంటివో. అలా పాటించనప్పుడు వాటిల్లే ప్రమాదా లెట్టివో ?

నా ప్రయాణంలో ఒకటే ఆలోచన. అక్కడ బెడిసిన పరిస్థితిని ఎలా సమన్వయ పరచడం— అన్నది. ఏ సంసారంలో కోడలుపిల్ల బాధపడుతున్నదంటే దానికి కారణం ఒక్కటే — భర్తపాలన సరిగా లేకపోవడం అదే నాకు తెల్సినదీ, వూహించినదీ. బావతో చెప్పాల్సిన మాట లేవిటి? నా మాటలతో ఎలా అతనికి నమ్మకం కుదర్చటం? నా మాటలు నిండా ఎలా జీవిత సత్యాలని నింపడం —మొదలయిన ఆలోచనలు బుర్రలో కిర్రు కిర్రు లాడుతున్నాయి.

'జీవితంలో ఏసారి తప్పటడుగు వేసేసిన తర్వాత ఆ తప్పటడుగుతో యింకా తప్పుదార్ను పట్టి అధఃపతనానికి పాలవడం కంటే భరించి, ఆలోచించి సవరించుకోవడం అవసరం. మన కళ్లతో ఎన్ని జీవితాలు చూడడంలేదు ? భవిష్యత్ అంతా నాశనం చేసుకొని, సంసారం నరకం చేసుకొని, పెళ్లాం కన్నారింట్లో—భర్త యింకొకరితో హీనంగా, నీచంగా పిల్లా జెల్లా, మురిపెమూ ముద్దూ లేని గొడ్డు జీవితాలు గడపడం. ఇన్ని చూసీ — మనం కొద్దో గొప్పో చదువుకొని, యింతో అంతో లోకజ్ఞానం సంపాదించుకొని— జీవితాలని పాడు చేసుకొంటే ఎలా ? మన జీవితమంతా ఉండేవారు ఎవరో ఆలోచించక నీవు ప్రవర్తించా వనలేను. తప్పులుంటే క్షమించడంలోనే ఉంది గొప్పతనం, మొదలైనవి యేవేవో చాల విషయాలు నెమ్మదిగా పాలంలోకి తీసుకొచ్చి, గట్టుమీద కూచోబెట్టి చెప్పాలనుకొన్నాను. ఈ విషయంలో నెగ్గగలనని నమ్మకమూ కలిగింది.

అంత మరీ ఏ ఉత్తరముక్క రాయలేనంత చేతకానిది కాదుగదా ? చెల్లెలన్నా తన బాధ అన్నయ్యకి రాసుకోలేక పోయిందే అని యింకో ఆలోచన కలిగింది. తెలియక పోవచ్చును. లేక అవసరం లేదనుకొందో. లేక పరిష్కారం జీవితంలో లేదనే నిరాశ కలిగిందో. నా జీవితంలో అన్నయ్య లేడనుకొందో—నా వూహాకి తట్టలేదు. కాని యిన్నాళ్లా అన్నయ్య జ్ఞాపకమే లేదు అనుకొనడానికి వీలుగా ఉంది — నేను ప్రత్యక్షమయేసరికి—కమల చూసే తీరులో.

'మీ అన్నయ్యొచ్చాడు' అనేసరికి అత్తవారింట్లో ఆడపిల్ల పొందే సంతోషం ఎలాంటిదో కమల కళ్లల్లో కన్పించిం దానాడు. పాత జీవితాలని మరచిపోయి ప్రస్తుతాన్ని కొత్తగా చూస్తోంది. కమల మనసులోని ఆలోచనలు మాయమైపోయాయి. నా బాధ, బరువూ ఎవరో పంచుకొంటున్నారు అనుకొంటున్నట్టుంది.

'మీ అన్న య్యొచ్చిన ట్టున్నారు—'

కోడలు అనబడే పిల్లకి ఆ వాతావరణంలో ఆ మాట గౌరవం. గర్వం.

'ఏం తెచ్చాడు ?'

ఆమె సంతృప్తిగా సమాధానం చెప్పుకోవడానికి వీలుగా 'ఖరీదైన చీర.'


ఇంకా వివరముకోవాలంటే, తెచ్చి యిచ్చిన మిఠాయి, పళ్లూ. అవన్నీ అనవసరం అని కాదు. అవి సమాజంలోని స్థానాన్ని నిలబెట్టేవి, నిశ్చయించేవి. అన్నయ్య రిక్తహస్తాలతో వచ్చాడని సంతోషించిన స్త్రీ ఎవరన్నా ఉంటే — ఆమె పరిస్థితి అదృష్టవంతులకు లభించేదిగా ఉందనేది గ్రహించాల్సిన విషయం. అన్నయ్య లేక తమ్ముడే అలా వచ్చినందులకే సంతోషించే మనస్సులు లేవని చెబుతున్నా ననుకోవడం తప్పు.

బావకూడ కనిపించి గౌరవంగా లోపలికి తీసుకు పోయాడు.

ఒక్కొక్కసారి పరిస్థితులు తారుమా రవుతాయి. ఎవరిని రక్షించాలని మనం వెళ్లతామో వాళ్లని కష్టపెట్టినవాళ్లం అవుతాము. ఎవరికి జ్ఞానోదయం చేస్తామనుకొంటామో—వారినుండే చివాట్లు తినొచ్చును. మన మనుకొన్నది, పరిష్కార మాలోచించినది ఆ పరిస్థితిలో అక్కడ పనికిరాకపో వచ్చును. అలాంటి తారుమారే జరిగింది నాకక్కడ.



గృహాములో వాడదగు సినిమా
ప్రొజెక్టరుకు ఆర్డరు యివ్వండి




ఆనందదాయకమైన వినోద కాలక్షేపం, అద్భుతములు, సాహసములు సినిమాల్లోనే ఈ ప్రొజెక్టర్‌తో చూడవచ్చును. టార్చిలో గాని లేక ఏ.సి/డి.సి ఎలక్ట్రిసిటీతో పని చేయించవచ్చును. 35 ఎం. ఎం.ఫిలింవాడవచ్చు. సినిమాలోని చిత్రములు తమంతటతామే వివిధ రంగులతో కదలుచుండును. ఖరీదు: రు 15/-కి 40' ఫిలిం & 4'×3' స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకం ఉచితం. పోస్టేజిరు4-50 డీలక్స్‌స్పెషల్ రు25; 60' ఫిలిం, స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకము ఉచితం. పోస్టేజి రు. 5/—పూర్తితృప్తిలేనిచో డబ్బు వాపసు. కొద్దిస్టాకు వున్నది. నేడే ఆర్డరు పంపండి.
HollywoodCinemaCorpn(Regd)
(WAM), 2194, Kalyanpura,
Delhi -6.




నిత్య గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యముగా సంతాన యోగ్యులుగా చేయును. అన్ని షాపుల దొరకును. సీసా 2.0.0

కృష్ణాలేబరేటరీ బెజవాడ

అత్తా మామల్లో కూడా గౌరవాలే వస్తువస్తున్నాయి. కాని వ్యతిరేకా లేమీ లేవు. విన్నవానికీ—కన్నవానికీ భేద ముందంటారే — అదే యిక్కడ ధ్రువపడింది కూడ. ఎలా విషయంలోకి అడుగు పెట్టడం — అసలు యదార్థాలు తెలుసుకోవడం యెలా అన్నది పెద్ద సమస్య అయింది నా పాలిట. నే నెరిగిన మనుష్యులు కొందరు ఉన్నారు ఆ వూర్లో. వాళ్ళకి విషయాలు కొంతవరకు తెలియొచ్చు. అక్కడే పొరపాటు ఉంది. ఇంటి గుట్టు రచ్చ కీడ్చడం—ఒకరి దగ్గర మనం తేలికపడిపోవటం తప్ప యింకే ఫలితమూ ఉండదు.

జీవితంలో యింకా పెద్ద సమస్యలు యీనాటి మానవుడికి ఉన్నవన్న విషయం నిజమే. ఇంతవరకూ ఆ పెద్ద సమస్యలు గురించే వాదోపవాదాలు వ్యాసాలు, ఉపన్యాసాలు, దీర్ఘయత్నాలు జరుగుతున్నాయి. ప్రపంచ దృష్టిలో చిన్న సమస్యలనిపించుకొంటున్న జాతి, మత, భాషా భేదాలు, ప్రాంతీయ తత్వాలు, ఆశ్రిత పక్షపాతులు లాంటివి పరిష్కార వాంఛితాలుగా భావిస్తున్న రోజుల్లో కొత్త దంపతుల సంసారంలోని చిక్కులు కొత్త సమస్యగా సామకాలిక పాఠకలోకం గ్రహించకపోవచ్చు. కాని, అనుభవ మవుతున్న రోగానికి కూడ కొంత ప్రాధాన్యం యిచ్చి మందుపెట్టి రాబోయే రణం గురించి నిరోధక యత్నాలు చేయాలి మరి!

సాయంత్రం. ప్రయాణ బడలిక తీర్చు కొంటున్నాను. నాకు అనుమానం. చెల్లెలు అసలు తన బాధ చెప్పుకోదో యేమో నని! ఉత్తరం రాయని చెల్లి తనస్థితి చెప్పుకొనే మనస్తత్వం గలదని యెలా అనుకోవడం. సరే నేనే అడగాలని నిశ్చయం చేసుకోవాలని నిశ్చయించుకొన్నాను. అందులోనూ నాన్నగారు రాసిన విషయమే గదా. అలాగే సంభాషణ కదపొచ్చు అని.

ఇంకో ఆశ్చర్యమైన విషయం కూడ యిక్కడ పేర్కొనాలి. కమల ముఖంలో ఎక్కడా బాధ కన్పించలేదు. కమల బాధలు గుప్తంగా దాచుకోగలిగినంత శక్తివంతురా లయిందా అనుకొంటున్నాను. ఏమో చీర కట్టడంతోనే తరతరాల అనుభవ సత్యాలని మోస్తున్నట్టు ప్రవర్తించే స్త్రీలు కమలకు సహజంగా అబ్బినదే మరి!

మంచం దగ్గరికి వో స్టూల్ లాగి ఫలహారం పెట్టింది. మంచినీరు గ్లాసుతో మళ్ళీ వచ్చింది. నాకు కాఫీ అలవాటు లేకపోవడం కమలకు గుర్తుండడం గమనీయం. చెల్లెల్నే చూస్తున్నాను తడవా. పాతికేళ్ళవాడిని. నాకు యింకా సంసారమూ తెలీదు. సాగరమూ తెలీదు. అన్నిటి లోతుపాతులనీ, మంచీ—చెడులనీ అనుభవిస్తున్న కమలంటే కొత్తగానే ఉంది నాకు. మంచంపందిరికి చేరగిలబడింది. ఆమెలో అంతవరకూ ఉన్న ఉత్సాహం చల్లారిపోవడంవల్ల మంచినీరు అందుకొన్నచేయి అలానే ఆగిపోయింది.

'బాబు ఉత్తరం రాసాడు. అందుకే వచ్చాను' అన్నాను చివరికి. సంభాషణలోకి దింపడమే అంతర్యం.

కమల [illegible]. [illegible] స్పష్టీకరించడం కొంతటికి సులభంగా [illegible] విద్య. కమల కళ్ళల్లో నీరు మళ్ళలా తిరిగి మెల్ల మెల్లగా కిందికి జారుతోంది. ఆ పెద్ద కళ్ళు, ఆ పిలుపు నయనాలు అప్పుడే లోకంలోని యిన్ని బాధలని చెప్పుకోడం నేర్చుకొన్నాయిగదా అని ఆశ్చర్య పోయే సమయం కాదది నాకు. మనస్సుకి దెబ్బ తగిలింది. హృదయం బాధ నింపుకొంది. హృదయం తేలిక పడడం వేరు. బరువవడం వేరు. గుండె బాధతో నిండడంతో బరువైంది. రక్తంలోని ఏదో ఒక శక్తి క్షీణించిపోయింది గాబోలు.

అంతెందుకు? నా అనుభవలేమికి ఒక్క ఉదాహరణ చాలు. చెల్లెలు అలా కంట తడిపెట్టుకుంటే జవాబు చెప్పలేకపోయాను సరిగదా సముయస్ఫూర్తిగా వోదార్చడం చేతనవకపోవడం విడ్డూరం. నేనూ ఆ బాధతో కొట్టుకుపోయాను. ఆలోచించాల్సిన శక్తి క్షీణించిపోయింది. ముఖంలో అలుముకొన్న దైన్యం, మెల్ల జారిగా జారుతోన్న కన్నీరు నా మనస్తత్వాన్నే పిడికిట పట్టుకొన్నాయి.

'బాబుకి......వాలుగ్గైదు నెలలవింది....కొంతకో ఉత్తరం చెప్పుచ రాస్తున్నాను.....రమ్మని—ఏడాది మిది కబుర్లు కూడ పెట్టాను. అత్త ఏ విధంగా చెప్పి పాడుస్తుందో నీకు తెలీదురా—ఇప్పటికీ రాలేదు. అమ్మా అయ్యాలేని చందమయింది' కంఠం రుద్ధం చేసుకొంది. జీరవయికుతోంది గొంతు. గుండెలో యెంత బాధ, హింస, నిస్సహాయత లేకపోతే అంత తేలిగ్గా ఆ అశ్రువులు ఏకధారగా కురుస్తాయో ఆ సమయంలో వూహించలేదు కాని యిప్పుడు నన్ను కలచి వేస్తున్నాయి.

నిజంగా దౌర్భాగ్యం. ఎంత విజ్ఞానము, సంఘంలో మంచి పలుకుబడి, ఇతరుల మనస్సులో గౌరవభావం మొదలయినవి వుండి యేం లాభం? అవసరమయిన దగ్గర అవసరమయిన మాటలాడలేనప్పుడు నానించి యెలాంటి మాట విన దలిచాం గిందో యిప్పటికీ నాకు అంతు చిక్కని విషయం.

'ఆయన మాత్రం ఏం చేస్తారు. అమ్మా, అయ్యా దగ్గర నోరెత్తలేరు. ఎన్నన్నా వూరుకొంటారు. అలా వూరుకోవడమే కొంత నయమయింది' ఈ మాటలు వింటున్నప్పుడు కూడ కొంతసేపు నాకు భావం బోధపడలేదు. ఇంతకుపూర్వంవలె వింటున్నాను. మధ్యలో ఆపినట్టయింది. జీవితంలో ఒక్క భర్తవలన తప్పించి, యింకోరివలన సంసార జీవితం దుఃఖభాజకం కాదనే నా నిశ్చల నిర్ణయం దెబ్బతిన్నది. ఆ......

''బావకీ, నీకూ ఏ పొరపొచ్చాలూ లేవా? కమలా?''

లేవన్నట్టే తలూపింది. 'ఆయు నొత్తి అమాయకలు. పొలంలో పని చూసుకోవడమూ—తండ్రేది చెపితే అది చేయడం తప్పించి యింకో విషయం తెలీదు. ఆయన్ని చూసేసరికి కళ్ళ నీరు తిరుగుతాయి. నన్ను చూసి ఆరోజంతా మది కన్పించరాయన.' ఈ మాటలని జాలితో నింపే ఆ స్వరం యిప్పుడు వింటున్నట్లే వుంది. సిరకొంగుతో కళ్ళు తుడుచుకోవటం, బాధ వెంగక్కకుండా వుండాలనే నటన, కళ్ళు పటపటమూసి తెరవడం యిప్పుడు చూస్తున్నట్టే వుంది.

అంతలో బావ రానే వచ్చాడు. [illegible]

ఏం లాభం ఉద్యోగానికి అర్హత కోల్పోయాడు. చిన్న రకం ఉద్యోగాలు చేయడం సమాజం దృష్టిలో చిన్న తనం. స్వతంత్రంగా సంపాదించుకొనే ఆశ కల్పించడంలేదు. జీవితం తండ్రిగారి నియంతృత్వంతో గడుపక విధిలేదు. దానికి తగ్గట్టు పిల్లల్ని పెంచడం కూడ సరిగా తెలీని పశువుల క్రూరపాలనకి చిన్నప్పటినించి అలవాటుపడిపోయి, రాటుతేరడం. 'తినడం లేదా వెధవ ఏదీ ఆ శ్రద్ధతో'—అలా పెంచిన వ్యక్తిత్వాలు యీ నాటికీ యిలా తయారయాయి.

ఇంతవరకూ నా సమస్య వేరు. ఇప్పుడు వేరు. ఇది నా సమస్యకాదు. ఆ భార్యా భర్తల సమస్య మాత్రమే. వాళ్లే అది పరిష్కరించుకోవాలి. నా సౌఖ్యం సత్ఫలితాల నిస్తుందనుకోవడం తెలివితక్కువ కింద లెక్కకట్టాలి. నేను బోధించితే వినేవారు చెల్లి, కొన్ని పరిస్థితుల్లో బావ. కాని, అత్త, మామగారు. ఏదో చెప్పచూపడం కూడ సాహసమే. నందిని పంది చేయబోయి పందిని నంది చేస్తే వచ్చే గొడవ జీవితాంతం అనుభవించాల్సి వుంటుంది. మాటలంత తేలిక పనయితే కొన్నాళ్లకి చూసుకొనేది. నాకంటే ఈ విషయంలో ఆమె చాలా నయం.

కమల వంట అంటూ వెళ్ళిపోయింది. బావ నా దగ్గర కమలకు మల్లే మంచం పందిరికు ఆనుకొని నిల్చున్నాడు.

'కూచోరా' అని పక్కకు జరిగాను.

కమల పడుగున్న బాధ బావ పడుతున్నాడా అన్నది యిక్కడ ఆలోచించుకోవాలి. లేక ఈ వ్యథ అంతా కమలకే సంబంధించినదేనా? జీవితంలో మంచికీ, ప్రేమకీ, ఆటపాటలకీ అలవాటు పడిపోయిన కమలకే బాధిస్తున్న విషయాలు మాత్రమేనా?

తనంత కొడుకుని హీనంగాచూసే తండ్రులు నాకు తెలీరు. అంచేత ఆవిషయం ఆశ్చర్యకరమైనదే. బావ కూడ చెల్లి మల్లే బాధపడుతూంటే ఈ విషయంలో సౌఖ్యం చేసుకోవాలనే ఆవేశం కలుగుతోంది. బావనెలా కదపడమని మౌనంతో వున్నాను. రాం లేచి, "పశువులకు గడ్డి వేయించి వస్తా" నంటూ కదిలాడు అక్కడనుంచి. నేను 'సరేలే ఆగు నువ్వు లేకపోతే ఆ పని ఆగిపోదులే' అంటూ చేయి పట్టుకొన్నా. దీనంగా చూశాడు. చెప్పుకోలేక పోతున్నాడు' 'చెప్పుకొనే శక్తి వుంటే—' అన్నట్టుగా చూస్తున్నాడు.

'వాడు (అంటే నాన్న) చూస్తే కేక లేస్తాడు'

ఆ మాటలు చాలు— నే నో నిశ్చయానికి రావడానికి. రాం వెళ్ళిపోయాడు. నాకు మిగిలింది ఆలోచన. లేచాను. బావతో అలా పొలం వెళ్ళాలని. ఏం చెపితేనేం కమల మాటలకంటే యెక్కువ బాధ కలిగించాయి. కొన్ని మాటలాడుతున్నపుడు కళ్ళల్లో గిర్రున తిరిగింది నీరు. 'కమల లేకపోతే నే నెటన్నా పోయేవాడిని' లాంటి మాటలు.

బహుశా యిలాంటి యిక్కట్లలోనే అమ్మ ఆత్మహత్యకి పూనుకొని వుంటుంది. అందుకే నా జీవితమంతా యిలా అయిపోయింది. ప్రపంచంలో జీవితానికి మిగిలిన ఒక్క వరమూ తల్లి ప్రేమ. అది లేకండా చేసిన సమాజ సంకుచితత్వం కూకటి వేళ్ళతో పెళ్లగించాలి.

నాన్నగారు యెంత ఆలోచనా రహితంగా ప్రవర్తించారో యిప్పు డర్థమయింది. 'అమ్మా అయ్యా లేని చందమయింది' అన్న కమల మాటలు వెనక దాగివున్న చీకటిలో, లోకంలో మానసికంగా పడే బాధ అర్థమయింది. ఒక బలమైన నిరాశ చాలు జీవితాన్ని మంట గలిపేయడానికి.

ఈ యింటిలో యిలాంటి విష వాతావరణం తయారవడానికి యెలాంటి పరిస్థితి కారణమయిందీ అంతు చిక్కడంలేదు. అత్త, మామ లిద్దరూ యిష్టపడి చేసుకొన్న సంబంధం. నిజానికి ఈ సంబంధం విషయంలోనేకాదు. అన్ని సంబంధాల విషయంలోనూ 'రాం' ధోరణి ఒక్కలాగే వుండేది. 'పెద్దల మాట చద్దిమూట' అనుకొనే వ్యక్తి.

కట్నం కానుకల విషయంలో వీలయినంత ముద్దూ మురిపెం తీర్చుకొన్నాడు నాన్న. పెద్ద కూతురవడం వలన, తన చేతులతో చేయడంవలన, జీవితంలో ఆడపిల్లకి యిస్తున్నాం అనే భావం వలన అన్నీ సక్రమంగానే జరిగాయి.

ఆశ గొప్పది. జయమవుతున్నకొద్దీ ఆశ విజృంభిస్తుంది. పెళ్ళిలో మెడలోని నగ ఒకటి సుమారు రెండు వేలు ఖరీదు చేసేది మామ తీసుకొన్నాడు. ఆ విషయం నాన్నకి చెప్పడం జరిగింది. నాన్న సౌఖ్యం చేసుకోకండాపోయినా బావుండేది. లౌకికం ప్రదర్శించా రాయన. అది మాపాలుంచేసారాయన నగ పెడితేగాని పంపించేది లేదని. చివరికి నగ పెట్టకండానే పంపించాల్సి వచ్చింది. ఇప్పటికీ కూడ ఆ నగ ఆమె మెడలోకి రాలేదు.

అవలే ముళ్ళమొక్క. కొమ్మలు పెరిగితే ముళ్ళు పెరగవా? ముళ్ళు ముదిరాయి. ఇప్పు డవి గుచ్చుకొంటున్నాయి—అన్ని హృదయాలని. అయితే అందరికీవున్న బాధ వేరు. కమల బాధవేరు. జీవితంలో అలవాటు పడిపోయినవరకు చిన్న విషయాలు కూడ గొప్ప బాధ కలిగిస్తాయి. అలవాటు పడిపోతే హత్య చేసినా బాధ వుండదు. కమల చిన్న పిల్ల. లోకం సంగతి ఏం తెలీదు. మనస్తత్వ శాస్త్రాలు చదువుకోలేదు. ఏదో అందరికిమల్లే అన్నీ తెలిసినట్టు అనుకరించేది.

కమలకు నెల తప్పిందట. ఆ మాట విన్న తర్వాత నా కళ్ళల్లో కదులుతున్న చరిత్ర నా తల్లిది. కమలకి యే రకంగా ధైర్యం చెప్పడమో, ఆశ కల్గించడమో నాకు తోచడంలేదు. ఈ కష్టాలని నోర్చే శక్తి ఆమెకి నేను యివ్వాల్సిన బోధ. ఆమె భవిష్యత్తుని ఆశ పూరితంగా చూపించాల్సిన బాధ్యత నాకు వుంది. అన్నా చెల్లెళ్ల సంబంధం అలాంటిది అన్న మాటలలో వున్న భావం అది. అన్నగా నా ధర్మం నిర్వర్తించటానికి యిదో పరీక్ష. నా హృదయాన్ని, వివేకాన్ని వినియోగించుకొనడానికి యిదో అవకాశం. నా సంతృప్తి యీ సంఘటనయొక్క పర్యవసానంగా వుంటుంది.

ఆత్మహత్య చేసుకొన్న అమ్మకి లోపించినవి యివే. అన్న లేడు అమ్మకి. నాన్న (తాత—నాకు) వివేకంగా సమస్యను యోచించలేదు. నో పాఠం బోధించిన నీతి మర్చిపోతే వాడు తెలివి తక్కువ విద్యార్థి. రాజకీయ నాయకులు ఆ నీతి పెడచెవిని పెట్టడం వలనే యుద్ధా లొస్తుంటాయి.

కమల పెద్దమ్మలా—కమల జీవితం కోటి అవకూడదు. అది నాన్న వూహకి తట్టే—నాకు లేఖ రాసారు. ఆయన వచ్చి సహించలేరు కుమార్తె దుఃఖాన్ని. అందుకే నన్ను కోరారేమో!

'పండుటాకులు రాలిపోకపోతాయా?' చెల్లెలికి చెప్పిన కొద్ది మాటల్లో యిదొక మాట. ఆ తెల్లారి వచ్చేసేముందు యిచ్చిన ధైర్యంలో దీని స్థానం చిన్నది.

మామగారిని వంటరిగా పిలిచి, 'నే నెందు కొచ్చానో మీకు తెలుసు. నేనేం చెప్పాలనుకొన్నానో మీ రూహించే వుంటారు. మా అమ్మలాంటి జీవితం మా చెల్లెలికి రానీయకండి. ఆ పాపం యింకొకర్ని చుట్టుకోదు. ఆ జీవితాన్ని అంత చిన్న జీవితంగా మార్చేసి బావ జీవితంలో చిచ్చు పెరిగించకండి. అమాయకుడు రాం. ఉన్నంత కాలం బాధించగలరు కాని లేకపోతే బాధ పడతారు' అన్నాను.

మామతో జవాబులేని మౌనం.

* * *

నేను కమలనోదార్చే యోచనలో అలా నీతులు గరపాను గాని ఆ మాటలతో సంతృప్తి పొంది వుంటుందని నాకు ఆశ, నమ్మకమూ నశించాయి. మామగారికి ఆ మాటలన్నా యెందుకు చెప్పానా అని విచారం నాకు. నా మాటలకు విలువ లేకుండా చేసుకొన్నాను. తర్వాత పరిస్థితులు యింకా హీనంగా తయారయాయి. ఆ విషయం ఆ గ్రామస్థులవలన విన్నాను.

సీమంతం అయిపోయింది. అన్ని యిళ్ళల్లోనూ జరిగే తంతుకి భిన్నంగా, కోపంతో, పట్టుదలతో కార్యక్రమం పూర్తయింది. చెల్లెలిని యింటికి తీసుకుపోయారు నాన్నగారు. రెండేళ్ళక్రితం కమల వేరు. ఇప్పటి కమల వేరు. నిండుకుండలావుంది. తొణకదు. బెణకదు. సంసార జీవితం బోధించిన పాఠంతో పరిపూర్ణత సంపాదించుకొంది. సముద్రంలాపొంగే ఉత్సాహపు కెరటాలు తగ్గాయి. తొందర పోయింది. ఆలోచన—నిశ్చలత్వం నిండిపోయింది. హృదయంలో కారుణ్యం, మనస్సులో మంచితనం, కళ్ళల్లో, వదనంలో కన్పించసాగాయి. మాతృత్వం పోలికలన్నీ అంకురిస్తున్నాయి. కమల నాకంటె పెద్దదిలా కన్పిస్తోంది. ఇంతకుపూర్వం నటించింది. అనుకరించింది. ఇపుడు నిజంగానే పెద్దదయింది. నామీద గౌరవం కూడ పెంచుకొంది. ఆ గౌరవం ఎలా నిలబెట్టుకోగలనో—అన్నది ఈమధ్య నాపై బడ్డ యింకో బాధ్యతగా తయారయింది.

కమలకి ఆడపిల్ల!. ఆ విషయం నాన్నగారు రాసిన రోజున నా సంతోషానికి పట్ట పగ్గాల్లేవు. చిన్నపాపకోసం ఏవేవో వస్తువులు, చిన్న బంగారం గొలుసు, పట్టుగౌను తయారు చేసుకొన్నాను.

నాన్న దగ్గరినించి యింకో ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం ఈ సమయంలో రాకూడనిది. ఆ విషయం నేనైతే కమలకి తెలియజేయను. కమల ఆరోగ్యం కోలుకున్నవరకు. మరి ఏం చేశారో? కమల ఆ విషయం వినకూడదు.

రాం ఎక్కడికో వెళ్ళిపోయాడట!

అయినా ఈ విషయం కమలకి చెప్పకండా ఎంత కాలం వుంచడం జరుగుతుంది?

నా ప్రయాణం ఆపు కొన్నాను. నేను కమలని చూడలేను. ★